నందిగామ మండలం రంగాపూర్‌లోని కోట మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్ తదితరులు
- నందిగామ, జూన్26

ప్రొసీడింగ్ అందజేత

మేడిగడ్డ మాజీ సర్పంచ్ అంబర్‌సింగ్‌కు ప్రొసీడింగ్ అందజేస్తున్న జడ్పీటీసీ నేనావత్ అనురాధ

ఆమనగల్లు, జూన్ 26 : మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని జడ్పీటీసీ నేనావత్ అన్నారు. మండల పరిధిలోని మేడిగడ్డ తండాలో సీసీ రోడ్డు నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ. 5లక్షల నిధులు విడుదలైనట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని బుధవారం ఆమనగల్లు పట్టణంలో జడ్పీటీసీ మేడిగడ్డ తండా మాజీ సర్పంచ్ అంబర్‌సింగ్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, పాలశంకర్, పాండూనాయక్, శంకర్‌నాయక్, శ్రీనూనాయక్, రవీందర్‌నాయక్, ఉమ్లానాయక్ ఉన్నారు.

రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి

కొత్తూరు, జూన్ 26: రోడ్ల నిర్మాణం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ఎస్సీ వాడ, మల్లాపూర్ తండాల్లో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ముఖ్యంగా అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవినాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు దశరథ్‌నాయక్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోడి దర్శన్, జయేందర్‌రెడ్డి, రాజుగౌడ్ పాల్గొన్నారు.

ప్రతి కాలనీ అభివృద్ధి కృషి

తుర్కయాంజాల్, జూన్ 26: వార్డు పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 18వ వార్డులోని మధురనగర్ కాలనీలో రూ.13 లక్షల 50వేలతో సీసీ రోడ్డు పనులను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ వార్డు పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని తెలిపారు. స్థానిక చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధా సహకారంతో పెద్ద ఎత్తున్న 18వ వార్డులో అభివృద్ధి పనులను చేపడుతానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

చేవెళ్ల రూరల్, జూన్ 26 : యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో పోలీసులు గుర్తించి కాపాడిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన విఠలయ్య కుమారుడు ఆనంద్ (21) చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి దవాఖానలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. బుధవారం ఇంట్లో చిన్న గొడవ కారణంగా తండ్రి మందలించాడని మనస్తాపం చెంది ఇంట్లో నుంచి వెళ్లిపోయి పురుగుల మందు పౌడర్‌ను వాటర్ బాటిల్‌లో కలుపుకొని తాగుతూ వీడియో చిత్రీకరించి వాట్సాప్ స్టేటస్ పెట్టాడు. దీంతో సేట్టస్‌ను చూసిన తండ్రి విఠలయ్య పోలీసులకు సమాచారం అందించాడు. జియో ట్యాగింగ్ ద్వారా ఆనంద్ ఉన్న ప్రదేశాన్ని పోలీసులు గుర్తించారు. చేవెళ్లలోని కొనగట్టు శివాలయం దగ్గర పడి ఉండడంతో వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించారు. యువకుడికి సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆనంద్ చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ నరేశ్, హోంగార్డ్ రమేశ్‌లను చేవెళ్ల ఏసీపీ కిషన్, సీఐ లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

చేవెళ్ల రూరల్, జూన్ 26 : చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి దవాఖాన సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్యం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో 360 మందికి అన్ని రకాల వాధ్యులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో దవాఖాన వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

పశు వైద్యకేంద్రానికి కుర్చీలు బహూకరణ

కొత్తూరు, జూన్ 26: మండల వైద్యకేంద్రానికి కౌన్సిలర్ మాదారం నర్సింహాగౌడ్ బుధవారం కుర్చీలు బహూకరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. స్ఫూర్తి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మదారం కృష్ణగౌడ్, వెంకటేశ్, బీఆర్‌ఎస్ నాయకుడు మోర జనార్దనరెడ్డి, వీరమోని శ్రీను పాల్గొన్నారు.

వాహనాలు సీజ్

చేవెళ్లటౌన్, 26 జూన్ : ప్రతి వాహనానికి తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం తెలిపారు. బుధవారం రాత్రి చేవెళ్ల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశం మాట్లాడుతూ.. నంబర్ ప్లేట్ లేని 12 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టాలి

ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్
నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి
అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్

చేవెళ్లటౌన్, జూన్ 26: విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని ప్రభుత్వం అరికట్టి విద్యార్థుల తల్లి తండ్రులను ఆదుకోవాలని కోరారు. విద్యా హక్కు చట్టం పేదల కోసం 25 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాఘవేందర్, ప్రదీప్, ప్రేమ్, శివ, శ్రీనాథ్, రేవంత్, శివ, ఆనంద్, మహేశ్, శ్రీనివాస్, సంతోష ఉన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌లో భాగంగా బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని పాఠశాలల బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న విద్యావ్యవస్థలో మార్పు రాలేదని, కనీసం డీఈవో, ఎంఈవో పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధం కావడం లేదన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సూర్యప్రకాశ్, భాను, జగదీశ్, నవీన్, మహేందర్, సాయి, నవీన్, నాని, ఓంప్రకాశ్, శ్రీదత్తు, అక్షయ్, సాయి, ప్రణీత్, అమరేందర్, పవన్, శరత్ పాల్గొన్నారు.

షాబాద్‌లో పాఠశాల బంద్ చేయిస్తున్న ఏబీవీపీ నేతలు

షాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా షాబాద్ మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమై 15రోజులు పూర్తవుతున్నా ఇంతవరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తి స్థాయిలో అందించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో రూ.లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. వీటిని నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు కుమార్, ప్రవీణ్, సంగమేశ్వర్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో వసతులు కల్పించాలి

పెద్దఅంబర్‌పేట : ప్రైవేటు స్కూళ్లలో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో యువజన నాయకులు మద్ది నిఖిల్, భానుచందర్, వడ్డేపల్లి శివ, సుర్వి కిశోర్, ప్రవీణ్‌కుమార్, జుబేర్‌ఖాన్ పాల్గొన్నారు.

కొత్తూరు : మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఏబీవీపీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ మేరకు బుధవారం మూసివేయించారు. కార్యక్రమంలో ఏబీవీపీ కొత్తూరు మండల కన్వీనర్ సురేశ్‌చారి, ఏబీవీపీ కో కన్వీనర్ శివకుమార్ చారి, సుమిత్, నాని, జస్వంత్, కృష్ణ, ఉదయ్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : పాఠశాలల బంద్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

కేజీబీవీలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

షాబాద్, జూన్ 26: కేజీబీవీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న రెండు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షాబాద్ కేజీబీవీ(కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం)పాఠశాల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ...తమ పాఠశాలలో ఖాళీగా ఉన్న డే వాచ్‌ఉమెన్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల పదో తరగతి చదువుకున్న మహిళలు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు షాబాద్‌లోని కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.

పరిసరాల శుభ్రతకు చర్యలు

మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి
స్వచ్ఛ ఆదిబట్ల పేరుతో పర్యటన

ఆదిబట్ల,జూన్ 26: స్వచ్ఛ ఆదిబట్లతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆదిబట్ల గ్రామంలో స్వచ్ఛ ఆదిబట్ల పేరుతో గ్రామంలో పర్యటించి పరిసరాల శుభ్రత పేరుతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో కలిసి గడపగడపకూ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఆదిబట్ల బస్‌స్టాప్ పరిసర ప్రాంతాల్లో ఎన్నో ఏండ్లుగా పేరుకుపోయిన చెత్తను శుభ్రపరిచారు. అదేవిధంగా ఆదిబట్ల శ్మశానవాటిక మరమత్తుకు రూ.20లక్షలను కేటాయించామన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్‌గౌడ్, కమిషనర్ బాలకృష్ణ, డీఈ శిల్పా, నాయకులు సాంబయ్యగౌడ్, భూపతిగళ్ల రాజు, పాండురంగారెడ్డి, సాయిబాబాగౌడ్, రజనీకాంత్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

చేవెళ్లటౌన్, జూన్ 26: డ్రగ్స రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత, విద్యార్థులు పోలీసులకు సహకరించాలని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు. ఇంటర్నేషనల్ యాంటి డ్రగ్ డే సందర్భంగా బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జూనియర్ కళాశాల ఆవరణలో డ్రగ్స్, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా డ్రగ్స్ రహిత సమాజం నిర్మించేందుకు సహకరించాలన్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎస్సై ప్రదీప్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల ధ్యేయం

యాచారం : డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల ప్రధాన ధ్యేయమని యాచారం సీఐ శంకర్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ చేపట్టారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శంకర్‌కుమార్ మాట్లాడుతూ..డ్రగ్స్‌ను పూర్తి స్థాయిలో నివారించేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సాహకరించాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్‌ను సరఫరా చేసినా, వాడినా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐలు గోపాల్, వెంకటనారాయణ, పోలిస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షాబాద్ మండలం హైతాబాద్ వెల్‌స్పన్ కంపెనీలో డ్రగ్స్ నివారణపై కార్మికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐలు మహేశ్వర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి

కార్మికులకు అవగాహన

షాబాద్, జూన్ 26: డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షాబాద్ ఎస్ఐలు మహేశ్వర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి అన్నారు. బుధవారం డ్రగ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా షాబాద్ మండలంలోని హైతాబాద్ వెల్‌స్పన్ కంపనీలో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, నివారణ కోసం అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కంపనీ ప్రతినిధులు, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

మొయినాబాద్, జూన్26: మండల పరిధిలోని హిమాయత్‌నగర్ రెవెన్యూలోని విద్యా జ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ డే ను మొయినాబాద్ పోలీసులు నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐ పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐలు నర్సింహారావు, రామచంద్ర పాల్గొన్నారు.

యాదయ్య సేవలు మరువలేనివి

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, జూన్ 26: ముద్విన్ మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య గ్రామానికి చేసిన మరవలేనివని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మూడు రోజుల క్రితం కందుకూర్ మండలం దెబ్బడగూడ గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదయ్య మరణించాడు. బుధవారం ముద్విన్ గ్రామంలో యాదయ్య మృతదేహానికి ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి రూ.5 వేలు, రాధాకృష్ణ ట్రస్ట్ తరుపున జడ్పీటీసీ దశరథ్‌నాయక్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు యాదయ్య, భారతమ్మ, నాయకులు రాంరెడ్డి, నర్సింహాగౌడ్, లాయక్‌అలీ, జంగయ్య, వినోద్, భీక్యానాయక్, గోపాల్, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత విద్యార్థికి న్యాయం చేయండి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులకు వినతి

షాబాద్, జూన్ 26: కేసారం దళిత విద్యార్థికి న్యాయం చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు బేగరి రాజు అన్నారు. బుధవారం నగరంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కోడిగంటి లక్ష్మయ్య, శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాబాద్ మండలంలోని కేసారం గ్రామానికి చెందిన బేగరి రాములు కుమారుడు బేగరి యాదగిరి అదే గ్రామంలో విశ్రాంత ఉపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి ఇంటి దగ్గర జామ పండు తెంపుకున్నందుకు మైనర్ బాలుడిని చితకబాది, కాళ్లు, చేతులు తాళ్లతో కట్టేసి కొట్టినట్లు తెలిపారు. నిందితులపై షాబాద్ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ అరెస్టు చేయడంలో గోప్యం జరుగుతుందని చెప్పారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దళితులకు న్యాయం జరిగేంతరవకు పోరాటం చేస్తామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ప్రమోద్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు, రాష్ట్ర మీడియా కార్యదర్శి యాదగిరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నాగరాజు, భాను, దినేశ్, రాందేవ్ ఉన్నారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మయ్య, శంకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం నేతలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య

విద్యార్థులకు కళాశాల వసతుల గురించి వివరిస్తున్న ప్రొఫెసర్ సామ రవీందర్‌రెడ్డి

షాద్‌నగర్‌టౌన్, జూన్ 22: షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు కళాశాల ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సామ రవీందర్‌రెడ్డి అన్నారు. బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్‌తో కలిసి బుధవారం షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న విద్యా వివరాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాలలో అందిస్తున్న విద్యా బోధన, వసతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ అధ్యాపకులు ఉంటారని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులతో పాటు మెరుగైన విద్యాబోధన ఉంటుందన్నారు. అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, ప్రొజెక్టర్లు, వివిధ సబ్జెక్టుల్లో ఎంఫిల్, పీహెచ్‌డీ వంటి అత్యున్నత విద్యార్హత కలిగిన అధ్యాపకులు ఉన్నారన్నారు. ప్రస్తుతం కళాశాల బీఏ, బీకాం, బీఎస్సీలలో ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేలా అందరూ ప్రోత్సహించాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

కడ్తాల్, జూన్ 26: విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని సీఐ శివప్రసాద్ అన్నారు. కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాంనాయక్, మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. బుధవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను సీఐతోపాటు పలువురు సిబ్బంది శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్‌జీ, హెడ్ కానిస్టేబుల్ దశరథం, మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆమనగల్లు : ప్రభుత్వ ఉద్యోగాల్లో బదిలీలు సర్వసాధారణమని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు నేనావత్ పత్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ అన్నారు. ఆమనగల్లు మండల ఎస్ఐగా విధులు నిర్వహించి బదిలీలో భాగంగా కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్న బాల్‌రాం నాయక్‌కు పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం సన్మానించారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి

తుర్కయాంజాల్, జూన్ 26 : సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాల చేయూతనందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. హైదరాబాద్ సహకార కేంద్ర బ్యాంకు (హెచ్‌డీసీసీబీ) మహజన సభ (జనరల్ బాడీ మీటింగ్)ను తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ హోటల్‌లో డీసీసీబీ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా చేయూతనందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. డీసీసీబీ పరిధిలోని ప్రతి సంఘం ద్వారా రూ.2కోట్ల దీర్ఘకాలిక రుణాలు, రూ.50 లక్షల వరకు వ్యవసాయ రుణాలు రైతులకు అందించడానికి తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో భాస్కర సుబ్రమణ్యం, డైరెక్టర్లు రవీందర్‌గౌడ్, అంజిరెడ్డి, చంద్రశేఖర్, సతీశ్, ప్రవీణ్‌రెడ్డి, మల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్యాంసుందర్, సైదా, రాణి, గిరిధర్ పాల్గొన్నారు.

కట్టెల లారీ బోల్తా.. ట్రాఫిక్ జామ్

ఇబ్రహీంపట్నం, జూన్ 26: కట్టెల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎదుట సాగర్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగింది. సీఐ ఆంజనేయులు తెలిపిన కథనం ప్రకారం.. మాల్ నుంచి హైదరాబాద్ వైపు కట్టెల లోడుతో వెళ్తున్న లారీ ఓవర్‌లోడు కారణంగా అదుపు తప్పి బోల్తా పడినట్లు తెలిపారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అప్రమత్తమైన పోలీసులు వాహనాలను పక్కదారి మళ్లించారు. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరుగలేదని పోలీసులు పేర్కొన్నారు.

మట్టి టిప్పర్ల పట్టివేత

అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు మట్టి టిప్పర్లను బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ వద్ద పట్టుకున్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ ఆంజనేయులు హెచ్చరించారు. వీటిని సీజ్‌చేయడంతో పాటు నిర్వాహకులపై కేసులను నమోదు చేస్తామని తెలిపారు.

కుక్కల బెడద నుంచి రక్షించాలి

తుర్కయాంజాల్, జూన్ 26 : మున్సిపాలిటీలో కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ బీఎస్పీ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కోశాధికారి పట్నం రమేశ్ కురుమ ఆధ్వర్యంలో బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందన్నారు. కుక్కలు తరచుగా చిన్నారులు, వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నాయని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మున్సిపాలిటీ కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సైదులు, రాజు, సత్యం, తిరుమల్, నరేశ్, చిత్రం కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు చేయూత

షాద్‌నగర్‌రూరల్, జూన్ 26 : విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం పదిలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అగర్వాల్ తెలిపారు. ఫరూఖ్‌నగర్, కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడ, షాబాద్, బాలనగర్ మండలాల్లో పదో తరగతిలో 9 జీపీఏ, 10జీపీఏ సాధించిన 20 మంది విద్యార్థులకు ఇంటర్మీడియట్, తర్వాత ప్రొఫెషనల్ కోర్సు తీసుకునే వారికి ప్రగతి గ్రామీణ స్కాలర్‌షిప్ కింద ప్రతి సంవత్సరం లక్ష రూపాయలను అందజేయనున్నట్లు తెలిపారు. ఆదేవిధంగా ఆరు మండలాల్లో పది పాసైన ప్రతి విద్యార్థికి ప్రసంశా పత్రాలతో పాటు కాలేజీ బ్యాగ్స్ అందజేసినట్లు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల అధ్యాపకులను సన్మానించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆరు మండలాల ఎంఈవోలు, సొసైటీ సభ్యులు జగదీశ్, ప్రవీణ్, చంద్ర, కార్తీక్, శ్రీకాంత్, ప్రగతి, తులసి, లావణ్య, మానస, శ్వేత, శృతి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి

శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య

చేవెళ్ల రూరల్, జూన్ 26 : కార్యదర్శులు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో రిజిస్టర్‌లు సక్రమంగా మొయింటెన్ చేయాలని ఎంపీడీవో వెంకయ్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో వెంకయ్య మాట్లాడుతూ.. మిషన్ భగీరత నీటి సరఫరా, గ్రామాల్లో నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, చెత్త డంపింగ్ యార్డులు, పారిశుధ్య నిర్వహణ తదితర విషయాలపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



రైతుల సంక్షేమానికి కృషి

సంఘం చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన హనుమంత్‌రెడ్డి సన్మానిస్తున్న డైరెక్టర్

మంచాల, జూన్ 26: రైతుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తాను నిరంతరం పనిచేయనున్నట్లు మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హనుమంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మంచాల సహకార సంఘం చైర్మన్‌గా బాధ్యతలను అధికారుల సమక్షంలో చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న ప్రతి రైతు సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. పంటరుణ మాఫీ పొందిన ప్రతి రైతుకు వెంటనే రుణాలు అందిస్తామన్నారు. ముందుగా నూతన చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన హనుమంత్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు యాదయ్య, జనార్ధన్‌రెడ్డి, వెంకటేష్. రమేశ్, సత్యనారాయణ, బ్యాంకు సీఈవో శ్రీను, రమేశ్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

మంచాల, జూన్ 26: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ అన్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన మార అంజయ్య అనారోగ్యానికి గురై నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 2లక్షల 50వేల ఎల్‌వోసీ చెక్కును బుధవారం వారి కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదయ్య, పండరీనాథ్, దాసరమోని రమేష్, చంద్రయ్య, మార సురేశ్, అంతటిరాజు గౌడ్, ఎల్లేశ్, సురేశ్, పర్వతాలు, శ్రీనివాస్, మల్లేశ్, కృష్ణ పాల్గొన్నారు.